


నేటి దినపత్రిక

# సూర్య

www.suryaa.com

నిజామాబాద్ కామారెడ్డి



సోమవారం 17 మార్చి 2025 3 పేజీలు


# గుమగుమలాడుతున్న హాలీం..

## • రంజాన్‌లో నోరూరిస్తున్న హలీం రుచులు

## • ప్రతిరోజు లక్షల రూపాయల్లో వ్యాపారం





**సూర్య నిజామాబాద్ ప్రతినిధి**

హలీం... రంజాన్ మాసంలో లభించే అరుదైన వంటకం. ముస్లింలు సంప్రదాయంగా భావించడంతో పాటు అన్ని మతాల వారు ఇష్టంగా తినడంతో ప్రాచుర్యం ఉంది. కులమతాలకు అతీతంగా ప్రజలందరూ ఇష్టపడే హలీంకు ఒకప్పుడు హైదరాబాద్ కేంద్రంగా ఉండేది. మారుతున్న కాలానికి అనుగుణంగా నిజామాబాద్, కామారెడ్డి నగరలతో పాటు, ఆర్మూర్, బోధన్ కేంద్రాల్లోనూ నోరూరించే హలీం హరీస్ రుమాల్ రోటి రెడ్ చికెన్ చిల్లి చికెన్ లెగ్‌ప్పై వంటి నోరూరించే వాటిని తయారు చేయడం జరుగుతుంది.

2లో

## జిపి కార్యదర్శి సంతకం ఫోర్జరీ నలుగురు రిమాండ్

**- ఎస్సై స్రవంతి**

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి / దోమకొండ:**



కామారెడ్డి జిల్లాలోనిదోమకొండ గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకం ఫోర్జరీ చేసిన కేసులో శనివారం నలుగురిని డిమాండ్ చేసినట్లు ఎస్సై స్రవంతి ఆదివారం తెలిపారు. వివరాల్లోకి వెళితే చింతల రవీందర్, మన్ని శ్యామ్ రెడ్డి, మంగల్ పల్లి శ్రావణ్, కామారెడ్డి రబ్బర్ స్టాంపు తయారీదారు దొంతి కృష్ణ ను అరెస్టు చేసి రిమాండ్ కు తరలించినట్లు ఆమె తెలిపారు. గ్రామపంచాయతీ రసీదులు సృష్టించి వాటితో బ్యాంకులో ఇతరుల పేరు మీద ఉన్న గోల్డ్ లోనూ చెల్లించి తమ పేరు మీద గోల్డ్ లోన్ తీసుకున్నట్లు ఆమెవివరించారు. కోర్టు శ్యూరిటీ పత్రాల విషయంలో గ్రామపంచాయతీ కార్యదర్శి సంతకంతో పోర్జర్ చేసి పత్రాలు సృష్టించారని ఆమె తెలిపారు. ఈ మేరకు గ్రామపంచాయతీ కార్యదర్శి యాదగిరి ఫిర్యాదు చేయగా నలుగురిపై కేసు నమోదు చేసి రిమాండ్ కు తరలించినట్లు తెలిపారు. ఇలాంటి తప్పుడు విధానాలకు పాల్పడిన వారికి చట్టపరమైన చర్యలు తప్పవని ఆమె హెచ్చరించారు. ఇలాంటి సంఘటనలు ఎవరు దృష్టికి వచ్చినా వెంటనే పోలీసులకు సమాచారం అందించాలని ఎస్ఐ స్రవంతి తెలిపారు.

## ఓకే దేశం - ఒకే ఎన్నిక, జరగాలి.

**- అర్బన్ ఎమ్మెల్యే దాన్ పాల్ సూర్య నారాయణ**

**సూర్య - మోపాల్**

ఒకే దేశం ఒకే ఎన్నిక జరగాలని, ఇందుకు బీజేపీ 1984నుంచి మద్దతు ఇస్తుందని అర్బన్ ఎమ్మెల్యే దాన్ పాల్ సూర్య నారాయణ గుప్తా తెలిపారు. ఆదివారం జిల్లా కేంద్రం లోని పార్టీ కార్యాలయంలో ఎన్నికల కార్యశాల నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ తమ పార్టీ 2019,2024,ఎన్నికల మేనిపెస్టో లో ఒకే దేశం, ఒకే ఎన్నిక, నిర్వహించాలని ప్రకటించామని అన్నారు. దేశావ్యాప్తంగా ఒకే సారి ఎన్నికలు నిర్వహించడం వల్ల ఎన్నికల వ్యయం తగ్గుతుందని అన్నారు.





## దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా కేటీఆర్ జగదీష్ రెడ్డి ల దిష్టిబొమ్మలు దహనం

**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ, మాజీ మంత్రి రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు మహ్మద్ అలీ షబ్బీర్ గారి ఆదేశాల మేరకు కామారెడ్డి నియోజకవర్గంలోని అన్ని మండల కేంద్రంలో అసెంబ్లీలో దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన జగదీశ్ రెడ్డి టిఆర్ఎస్ ఎమ్మెల్యే పై అలాగే ఆయనకు మద్దతు తెలుపుతున్న టిఆర్ఎస్ ఎమ్మెల్యే టిఆర్ఎస్ రాష్ట్ర వర్కింగ్ కమిటీ అధ్యక్షులు కేటీఆర్ శాసనసభ్యత్వాన్ని రద్దుచేసి చట్ట పరంగా వారిపై చర్య లు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ కామారెడ్డి పట్టణంలోని ఇందిరాగాంధీ విగ్రహం దగ్గర ధర్నా చేయడం జరిగింది. అనంతరం వారి ఇరువురు దిష్టిబొమ్మలను దగ్ధం (మిగతా 2లో)

# గుమగుమలాడుతున్న హాలీం...



**సూర్య కామారెడ్డి జిల్లా ప్రతినిధి**

**హాలీమ్ తయారీ ఇలా...**

గోధుమ రవ్వ, నెయ్యి, మటన్ (బోన్ లెస్), పుట్నాల పప్పు (తినే శనగ పప్పు), గరం మసాలా, ఉల్లిపాయలు, కొత్త మీర, పుదీనాతో తయారు చేస్తారు. లేత పొట్టేలు, దూలసం అయితే రుచి బాగా ఉంటుంది. మాంసాన్ని పెద్ద మందపాటి పాత్రలో 5 గంటల పాటు ఉడికిస్తారు. గోధుమ రవ్వ, పుట్నాల పొడి, గరం మసాలా వేసి బాగా కలిపి మరో 9 గంటల పాటు ఉడికిస్తారు. బాగా మెత్తగా ఉడికిన తర్వాత ఈ మిశ్రమానికి నెయ్యి కలిపి మెత్తగా కలిసిపోయే వరకు పొడవైన కర్రలతో రుబ్బుతారు. ఇరాన్‌కు చెందిన హుస్సేన్ జాబిత్ 1947లో హైదరాబాద్ లో మదీనా సర్కిల్ లో హాలీం విక్రయాలు ప్రారంభించాడు. తర్వాత కాలంలో 1956లో రంజాన్ మాసం. ప్రారంభమైన తొలిరోజు హాలీం పేరుతో కొత్త వంటకాన్ని తయారు చేసి 25 పైసలకు ఒక పాత్రలో ఇవ్వడంతో దీని ప్రస్థానం ప్రారంభం అయ్యింది. కోల్ బెల్ట్ ప్రాంతంలో చాలావరకు హాలీం హరీస్ తయారు చేసే హెూటల్లు వెలిశాయి. ఈ ప్రాంతంలో పారిశ్రామిక ప్రాంతానికి చెందిన వారు హైదరాబాద్ నుండి హాలీం హరీస్ తయారు చేసిన నిపుణులను తీసుకొచ్చి ఇక్కడ ప్రత్యేకమైన వంటకాలను చేస్తుంటారు. ముఖ్యంగా హాలీం హరీస్ తో పాటు రుమాల్ రోటి మరియు లెగ్ పీసులు చికెన్ 65 రెడ్ చికెన్ వంటి రుచికరమైన వంటలు చేయడం జరుగుతుంది. పారిశ్రామిక ప్రాంతంలో నెలరోజుల పాటు ముస్లింలతో పాటు హిందువులు ఆయారుచులను ఆస్వాదిస్తారు.

## హిందువులు ఐకంగా ఉండాలి - విడగొట్టాలని కుట్ర జరుగుతుంది.

**సూర్య - మోపాల్**



దేశంలో హిందువులను విడగొట్టే కుట్ర జరుగుతుందని, అందుకే ఇందువులందరు ఐక్యంగా ఉండాలని, రాష్ట్రీయ స్వయం సేవకు సంఘ్ దక్షణ మధ్య క్షేత్ర ధర్మ జాగరణ ప్రముఖ్ అమర లింగన్న అన్నారు. ఆర్ ఎస్ ఎస, శత వసంత ఉత్సావల్లో భాగంగా ఆదివారం గిరిరాజ్ ప్రభుత్వడిగ్రీ కళాశాల మైదానములో ఇందూర్ నగర శాఖల సంగమం నిర్వహించారు. ఈ సందర్బంగా అయన మాట్లాడుతూ ప్రతి హిందువు సంఘటితంగాఉండాలని సూసించారు. ఇప్పటికి దేశంలోని కొన్ని ప్రాంతాల్లో హిందువులు బలవంతంగా మైనార్టీ లోకి వెళ్లిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లి దండ్రులు హిందూ సంప్రదాయం పై అవహగాహనా కల్పించాలని అన్నారు. ఆర్ ఎస్ ఎస్, అంటే సమయ పాలన, క్రమశిక్షణ అన్నారు. సంఘమని అర్ధము చేసుకోవాలంటే ప్రత్యేక్షంగా అనుభవించాలన్నారు. కొందరు ఇందువులే ఆర్ ఎస్ ఎస్,పై విమర్శలు చేయడం బాధాకర విషయం అన్నారు. హిందువులు బలహీన పడితే దేశం బలహీన అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతకు ముందు 56.శాఖల కార్యకర్తలు పాల్గొని శరీరక్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో విభాక్ కార్య వహ అరుగుల సత్యం, ఎమ్మెల్యే దానన్ పాల్ సూర్య నారాయణ గుప్తా,దినేష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.

## పార్టీ కార్యకర్తలకు అండగా ఉంటా: మాజీ ఎమ్మెల్యే

**సూర్య- బిక్కనూర్**



బిఆర్ఎస్ పార్టీ కార్యకర్తలకు, సానుభూతిపరులకు ఎల్లప్పుడూ అండగా ఉంటానని, మాజీ ఎమ్మెల్యే గంప గోవర్ధన్ చెప్పారు. మండలంలోని బస్వాపూర్ గ్రామానికి చెందిన కుమ్మరి పందరి అనే వ్యక్తి అనారోగ్యంతో బాధం డుతున్న విషయాన్ని తెలుసుకొని ఆదివారం ఆయన ఇంటికి వెళ్లి ఆరోగ్య విషయాలను అడిగి తెలుసుకున్నారు. శాస్త్ర చికిత్సలు చేయించుకోవాలని, పార్టీ అండగా ఉంటుందని ఆయనకు భరోసా కల్పించారు. మాజీ ఎమ్మెల్యే వెంట గ్రామ మాజీ ఉపసర్పంచ్ రామగళ్ళ బిక్షపతి, పార్టీ గ్రామ అధ్యక్షుడు అమరావతి సిద్ధిరామిరెడ్డి నాయకులు ఉన్నారు

## మున్సిపల్ వర్కర్స్ యూనియన్ అధ్యక్షులుగా ఓంకార్

**సూర్య,భీమ్‌గల్**

మున్సిపల్ తెలంగాణ వర్కర్స్ యూనియన్ అసోసియేషన్ భీమ్‌గల్ మండల అధ్యక్షులుగా సున్నపు ఓంకార్ ఎన్నికయ్యారు. ఆదివారం ఆ సంఘం సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశంలో కార్యవర్గం ఎన్నుకున్నారు. ఉపాధ్యక్షురాలిగా కొండ్ర విజయ, బాలమణి కార్యదర్శిగా బి. విశ్వనాధం కోశాధికారిగా పతాని నవీన్, సహాయ కార్యదర్శులుగా మధు, మనోహర్ సలహాదారులుగా గుర్రం చిన్న రాజన్న, పోషన్న, ప్రవీణ్, రఘు , పోశాని, చెప్పాల లక్ష్మి లను ఎన్నుకున్నారు. ఎన్నికైన కార్యవర్గం కార్మికుల సమస్యలు పరిష్కరించేందుకు ముందుండి పని చేయడం జరుగుతుందని అన్నారు. ఈ సమావేశం లో మున్సిపల్ కార్మికులు పాల్గొన్నారు.



## 10వ తరగతి విద్యార్థులకు పరీక్ష పాడ్ ల పంపిణీ

**సూర్య కామారెడ్డి టౌన్**



కామారెడ్డి జిల్లాలోని సదాశినగర్ మండలంలోని అన్నారం గ్రామంలో నా రెడ్డి స్వచ్ఛంద సంస్థ వ్యవస్థాపకులు నా రెడ్డి మోహన్ రెడ్డి. %జుశ్గాుజ% గ్రామంలో ప్రతి విషయంలో సహకారంలో ముందు వరుసలో ఉంటూ నిరుపేదలకు ఆర్థిక సహాయం లాంటివి అలాగే పదవ తరగతి విద్యార్థులు పరీక్షలకు సిద్ధమవుతున్న వేళ వారికి తన వంతు సహకారం గా పరీక్ష ప్యాడ్లు బహుమతిగా విద్యార్థులకు అందజేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో అన్నారం గ్రామ కాంగ్రెస్ నాయకులు సల్మాన్ రగోతం రెడ్డి దయానంద్ మద్దికుంట మైసా గౌడ్ సాకలి శ్రీనివాస్ మండ్ల బలరాం కెంగార్ల శ్రీధర్ తదితరులు పాల్గొన్నారు.

## బోధ గయా పవిత్ర స్థలం బౌద్ధులకే చెందాలి

**సూర్య వేల్పూర్:**



వేల్పూర్ మండల విశ్వరత్న డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు ఆధ్వర్యంలో ఆదివారం భారత రాజ్యాంగం వర్ధిల్లాలి బీహార్ రాష్ట్రంలో బోధ గాయా స్థలం కోసం బౌద్ధ బిక్షులు నిరాహార చేస్తున్న దృష్ట్యా వారికి వేల్పూర్ మండల డాక్టర్ బి.ఆర్ అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు వారు సంఘీభావం ప్రకటించారు.అంబేద్కర్ యువజన సంఘం కమిటీ సభ్యులు మాట్లాడుతూ నేటికీ 33 రోజులు గడిచినాయి అక్కడ ఉన్న పవిత్ర స్థలం బౌద్ధులకే చెందాలి కానీ మాత్రము హిందువులది కాదు అని కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాలు బిటి 1949 చట్టాన్ని రద్దు చేయాలి అని నిరాహార దీక్ష చేస్తున్నారు .బొదగయ బౌద్ధులకే చెందాలని తెలిపారు. ఈ సంఘీభావం కార్యక్రమంలో మండల అధ్యక్షుడు జిన్నా ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి జాంబవ చమార్ ఉపాధ్యక్షుడు పి నారాయణ, శివకృష్ణ, కార్యవర్గ సభ్యులు పాల్ రాజ్, అజయ్,వేల్పూర్ మండల ఏవీఎస్ కమిటీ పాల్గొన్నారు

## గ్రంథాలయాన్ని తనిఖీ చేసిన గ్రంథాలయ చైర్మెన్

**సూర్య మాక్లూర్**



మండల కేంద్రంలో గల గ్రంథాలయాన్ని ఆకస్మికంగా చైర్మెన్ అంతిరెడ్డి రాజారెడ్డి తనిఖీ చేశారు.ఈ సందర్బంగా ఆయన మాట్లాడుతూ సమయపాలన పాటించాలని, పాఠకులకు ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆదేశించారు.అనంతరం లైబ్రరీ పరిసరాలను పరిశీలించి లైబ్రేరియన్ నరేష్ ను అభినందించారు.ఆయన వెంట సిబ్బంది,తదితరులు పాల్గొన్నారు.

## వైభవంగా కొనసాగుతున్న బ్రహ్మోత్సవాలు

**సూర్య- బిక్కనూర్**



మండల కేంద్ర శివారులో ఉన్న దక్షిణ కాశీగా పిలవబడే శ్రీ సిద్ధి రామేశ్వర ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాలు వైభవంగా కొనసాగుతున్నాయి. ఉత్సవాలలో భాగంగా రెండో రోజు ఆదివారం ఆలయంలో ఆలయ ప్రధాన అర్చకులు కొడకండ్ల రామగిరి శర్మ ఆధ్వర్యంలో ధ్వజరోహణ కార్యక్రమం, అగ్ని ప్రతిష్ట దేవత హెూమం, బలిహరణ, ఆలయం చుట్టూ ఎడ్లబండ్ల ప్రదర్శన ఇతర కార్యక్రమాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయంలో భక్తులకు అన్నదాన కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు. భక్తులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా అన్ని ఏర్పాట్లు చేసినట్లు ఆలయ కార్య నిర్వహణ అధికారి పద్మ శ్రీధర్ తెలిపారు.

## దళిత స్పీకర్ పై అనుచిత వ్యాఖ్యలు చేసినందుకు నిరసనగా కేటీఆర్ జగదీష్ రెడ్డి ల దిష్టిబొమ్మలు దహనం

(మొదటి పేజి తరువాయి)

చేయడం జరిగింది. ఈ కార్యక్రమంలో జిల్లా కాంగ్రెస్ అధ్యక్షులు కైలాస శ్రీనివాస్ రావు పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు పండ్ల రాజు జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి కామారెడ్డి నియోజకవర్గ యువజన కాంగ్రెస్ అధ్యక్షుడు గొడుగుల శ్రీనివాస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు గోనే శ్రీనివాస్ బీసీ సెల్ అధ్యక్షులు పుట్నాల శ్రీనివాస్ యాదవ్ మాజీ కౌన్సిలర్లు షేరు అంజద్, ప్రసాద్,రవి,పంపరి శ్రీనివాస్, కళ్ల గణేష్, నర్సింలు, మహేష్, నాయకులు సబ్బని శంకర్ లక్కపతిన్ని గంగాధర్,, కిరణ్ రఫిక్, సిద్ధికి మధు అంతంపల్లి సుధాకర్ రెడ్డి దోమకొండ శ్రీనివాస్ కళ్లెం సత్యం జగన్ సద్దాం నర్సా గౌడ్ ఎజాస్ తదితరులు పాల్గొన్నారు.

## బాలుడిని ఢీ కొట్టిన కారు బోల్తా.

**సూర్య - మోపాల్**



నిజమాబాద్ నగరంలోని జీ జీ కాలేజ్ సమీపంలో సైకిల్ పై వెళుతున్న ఓ బాలుడిని కారు ఢీ కొట్టింది అనంతరం కారు బోల్తా పడింది. జీజీ కాలేజ్ సమీపంలో లోని బై పాస్ రోడ్డుపై ఈ ఘటన చోటు చేసుకుంది ఈ ప్రమాదంలో పలువురికి గాయాలు అయ్యాయి. వివరాల్లోకి వెళ్ళితే హైదరాబాద్ కు చెందిన ఓ కుటుంబం కారులో బాసర కు వెళ్తుండగా నగరం లోని జీజీ కళాశాల సమీపంలో ఓ బాలుడు సైకిల్ పై వెళుతున్నాడు. దింతో బాలుడుని తప్పించ బోయే ప్రయత్నంలో కారు ఢీ కొట్టింది. అనంతరం అదుపుతప్పి బోల్తా పడింది. ఈ ప్రమాద ంలో కారు లోని ఐదుగురు గాయాలయ్యాయి. కాగా బాలుడు తీవ్రంగా గాయపడ్డాడు. వెంటనే క్షతగాత్రులను చికత్స కోసం జిల్లా కేంద్రం లోని జనరల్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు.బాలుడి పరిస్థితి విషమంగా ఉందని సమాచారం.

## రాష్ట్ర ప్రజలకు హెల్త్ పెన్షన్ అమలు చేయాలి

**- హేమోఫిలియా సొసైటీ జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ మోహిద్**

**సూర్య,లింగంపేట్**



రాష్ట్రంలో దీర్ఘకాళిక వ్యాధులతో బాధపడుతున్న ప్రజలకు ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వం మాదిరిగా హెల్త్ పెన్షన్ అమలు చెయాలని హేమోఫిలియా సొసైటీ కామారెడ్డి జిల్లా కోఆర్డినేటర్ సయ్యద్ మోహిద్ తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వన్ని కోరారు. లింగంపేట్ మండలంలోని పోల్కంపేట్ గ్రామా నికి చెందిన సయ్యద్ మోహిత్ ఆదివారం లింగంపేట్ విలేకరులకు ఒక ప్రకటనలు తెలిపారు. దీర్ఘకాళికా వ్యాధులైన హేమోఫిలియా,సికిల్ సెల్, తలసేమియా,పోలియో వ్యాధి,లివర్,గుండె మార్పిడి అయినా వారికి ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం సదరం సర్టిఫికెట్ తో సంబంధం లేకుండా ప్రతినెల 15 వేల పెన్షన్ తో పాటు,ఉచిత వైద్యాన్ని అందిస్తుందని తెలిపారు. రాష్టంలో సైతం ఇలాంటి హెల్త్ పెన్షన్ ను అమలు చేయాలని ఆయన కోరారు.

## కాంగ్రెస్ నాయకుల ధర్నా

**సూర్య మాక్లూర్**



మండలంలోని మాణిక్ భండారు చౌరస్తా వద్ద కాంగ్రెస్ నాయకులు తెలంగాణ పీసీసీ అధ్యక్షుడు బొమ్మ మహేష్ కుమార్ గౌడ్,ఆర్మూర్ నియోజకవర్గ ఇంచార్జి వినయ్ కుమార్ రెడ్డీ ఆదేశాల మేరకు ధర్నా నిర్వహించారు.ఈ సందర్బంగా కాంగ్రెస్ నాయకులు మాట్లాడుతూ తెలంగాణ శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన టిఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి మాట్లాడిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ధర్నా చేశారు.ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు రవి ప్రకాష్,బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు వెంకటేశ్వర్ రావు,విండో చైర్మెన్ అశోక్,యూత్ అధ్యక్షుడు వినోద్,అరిఫ్,జైల్ సింగ్,సందీప్,పరశురామ్,తదితరులు పాల్గొన్నారు.

## భద్రాచలం తలంబ్రాలు మీ ఇంటికే - తపాలా శాఖ.

**సూర్య - మోపాల్**

శ్రీ రామ నవమి సందర్బంగా, భద్రాచలం వెళ్లలేని భక్తుల కొరకు, తపాలా శాఖ ప్రత్యేక సేవలు అందిస్తుందని నిజమాబాద్ సీనియర్ సూపరిండెంట్ కె. జెనర్ధన్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. భారత తపాలా శాఖ, తెలంగాణ రాష్ట్ర దేవాదాయ శాఖ తో ఒప్పందం చేసుకొని ప్రత్యేక సేవలను అందిస్తుందని తెలిపారు. భద్రచలం వెళ్లలేని భక్తులు ఈ అవకాశాన్ని సద్వినయోగం చేసుకోవాలని, స్పీడ్ పోస్ట్ ద్వారా భద్రాచల సీత రామ స్వామి కల్యాణ తలంబ్రాలు 10గ్రామ్స్, 1ముత్యం, పసుపు, కుంకుమ, మిస్రి, కాజు, 80గ్రామ్స్ ప్రసాదం మీ ఇంటికే పంపబడుతుంది. భక్తులు తమ దగ్గరిలోని పోస్ట్ అఫిస్ లో రూ. 450/- చెల్లించి బుక్ చేసుకోవచ్చు. అదనంగా శ్రీ రామ కల్యాణ తలంబ్రాలు 20 గ్రామ్స్ మరియు 1ముత్యం కోసం రూ 150/-చెల్లించి పొందగలరు. ఈ ప్రత్యేక సే వాలు ఏప్రిల్ 1,తేది వరకు అందుబాటులో ఉంటాయి. ఈ అవకాశాన్ని భక్తులు ఉపయోగించు కోవాలని తెలిపారు.

# ఐక్యంగాఉంటూ,హక్కులు సాధించుకుందాం ఉద్యోగులకు పిలుపు

## - రాష్ట్ర,ఉపాధ్యక్షులు డాక్టర్. భట్టు విఠల్ ముదిరాజ్

**సూర్య, కామారెడ్డి ప్రతినిధి**

ప్రభుత్వం ముదిరాజ్ ఉద్యోగులంత ఐక్యంగా ఉంటు హక్కులు,సాధించుకుందామని టీఎంజీఈఏ తెలంగాణ ముదిరాజ్ ఉద్యోగుల రాష్ట్ర ఉపాధ్యక్షులు డాక్టర్ భట్టు విఠల్ ముదిరాజ్, ప్రభుత్వ ఉద్యోగులకు పిలుపు నిచ్చారు.కామారెడ్డి జిల్లా నిజాంసాగర్ మండల కేంద్రంలో ఆదివారం క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమంలో పాల్గొన్నారు.ఈ సందర్భంగా ఉద్యోగులసంఘం 2025 వ సంవత్సరం క్యాలెండర్ ను ఆవిష్కరించారు.ఆనంతరం ఆయన మాట్లాడుతూ ముదిరాజ్ సంస్కృతి, సాంప్రదాయాలు ఆచారాలు,అమ్మ పెద్దమ్మ తల్లి సంస్కృతిని ప్రతిబింబించే విధంగా,క్యాలెండర్ వుందని తెలిపారు.ముదిరాజ్ జాతి బిడ్డల త్యాగాలను అమర వీరులను చరిత్రను,



వివరించినట్లు తెలిపారు.ప్రజల కోసం త్యాగాలు చేసిన ముదిరాజ్ జాతి బిడ్డలైన పండగ సాయన్న ముదిరాజ్,కెవల్ కిషన్ ముదిరాజ్, హైద్రాబాద్ తొలి మేయర్ కొర్వి కృష్ణస్వామి ముదిరాజ్,మలి దశ తెలంగాణ తొలి అమరుడు పోలీస్ కిష్టయ్య ముదిరాజ్ లతో కూడిన, క్యాలెండర్ ను ప్రారంబిస్తూ జాతి పట్ల వున్న నమ్మకాన్ని విశ్వాసాన్ని ప్రతీ ఒక్కరిని పొందేలా కృషి చేయాలని ఆయన కోరారు.ఏ కులాలతో ముదిరాజ్ జాతికి కొట్లాట లేదని ప్రభుత్వం తోనే మన హక్కులు సాధించడానికి ప్రభుత్వ ఉద్యోగి పోరాటం,చేయాలని ఆయన కోరారు.మన మెంతో మన కంత వాట కోసమే మన కొట్లాట అని తెలిపారు. సామాజిక, న్యాయాన్ని ఆర్థిక ప్రగతిని రాజకీయ వాటాను సాధించే వరకు,మనమంతా కలిసి కట్టుగా కొట్లాడలని పిలుపు ఇచ్చారు.ఈ కార్యక్రమంలో జిల్లా మండల ఉద్యోగ ఉపాధ్యాయ సంఘాల నాయకులు,కార్యకర్తలు ఉద్యోగ్యుల సంఘం నాయకులు సురేందర్ ముదిరాజ్, కే.జనార్ధన్ ముదిరాజ్,దివిటి జనార్ధన్ ముదిరాజ్, కాశీనాథ్ ముదిరాజ్,ఎక్నాథ్ ముదిరాజ్, సాయిరాం ముదిరాజ్,లక్ష్మయ్య ముదిరాజ్, రాంచందర్ ముదిరాజ్,నాగేంద్ర ముదిరాజ్, మొగులయ్య, ముదిరాజ్,తదితరులు పాల్గొన్నరు.



### మాజీ మంత్రుల దిష్టిబొమ్మ దహనం

**సూర్య- బిక్కనూర్**

రాష్ట్ర అసెంబ్లీలో దళిత నాయకుడు, స్పీకర్ గడ్డంప్రసాద్ పట్ల బిఆర్ఎస్ మాజీ మంత్రులు కేటీఆర్, జగదీష్ రెడ్డిలు అనుచిత వ్యాఖ్యలు చేసి ఏకవచనంతో సంబోధించడం పట్ల ఆగ్రహం వ్యక్తం చేస్తూ ఆదివారం మండల కేంద్రంలోని స్థానిక సినిమా టాకీస్ చౌరస్తా వద్ద కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో మాజీ మంత్రుల దిష్టిబొమ్మలను దహనం చేశారు. ఈ సందర్భంగా జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ మద్ది చంద్రకాంత్ రెడ్డి, టిపిసిసి రాష్ట్ర ప్రధాన కార్యదర్శి బద్దం ఇంద్రకరణ్ రెడ్డి లు మాట్లాడుతూ ప్రజాస్వామ్యంపై అవగాహన లేని బిఆర్ఎస్ మాజీ మంత్రులు శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ ను అవమానించడం వారి అవివేకానికి నిదర్శనం అన్నారు. వారు వెంటనే బేషరతుగా రాష్ట్ర ప్రజానీకానికి క్షమాపణలు చెప్పాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు భీమ్ రెడ్డి, జిల్లా కిసాన్ సెల్ అధ్యక్షుడు కుంట లింగారెడ్డి, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు సుదర్శన్, పట్టణ పార్టీ అధ్యక్షుడు దయాకర్ రెడ్డి, యూత్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీరామ్ వెంకటేష్, సీనియర్ నాయకులు గాల్ రెడ్డి, గాండ్ల సిద్ధ రాములు, గంగల్ల భూమయ్య,నర్సింలు యాదవ్,నరసింహారెడ్డి, లింబాద్రి,దుంపల మోహన్ రెడ్డి,విజయ్ గౌడ్, మద్దూరి రవి పార్టీ నాయకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### పుట్టు పంచల కార్యక్రమంలో పాల్గొన్న డాక్టర్ నాగేశ్వరరావు



**సూర్య ఎల్లారెడ్డి**

ఇలాంటి మండలంలోని వెల్లుట్ల పేట గ్రామ లైన్మెన్ కాశిరాం కుమారుడు కుమార్తె పుట్టుపంచల కార్యక్రమం లో డాక్టర్ నాగేశ్వ రరావు పాల్గొని చిన్నారులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో వారితోపాటు వెల్లుట్ల పేట కొయ్యల రాజా గౌడ్ వెంకటాపూర్ మాజి సర్పంచ్ గౌలపల్లి మల్లేష్ కరిచ్చేవుల రాజు యాదవ్ పలువురు ప్రముఖులు పాల్గొని, కుటుంబ సభ్యులను ఆశీర్వదించారు.

### నాగిరెడ్డిపేటలో కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలు దగ్ధం.

**- హైదరాబాద్ - బోధన్ ప్రధాన రహదారిపై కాంగ్రెస్ నేతల నిరసన.**

**సూర్య , నాగిరెడ్డిపేట్**

అసెంబ్లీ స్పీకర్ పై బీఆర్ఎస్ నేత ఎమ్మెల్యే జగదీష్ రెడ్డి చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా ఆదివారం నాడు నాగిరెడ్డిపేట్ మండల కేంద్రంలో మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు ఎమ్మెల్యే జగదీశ్ రెడ్డి, బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ ల దిష్టిబొమ్మలను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ మొన్న జరిగిన అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి స్పీకర్ పైన అసభ్యకరంగా మాట్లాడి సభా మర్యాదను మంట గలిపారని , అసెంబ్లీలో సభను ముందుకు కొనసాగోద్దనే ఉద్దేశ్యంతో బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఇలా వ్యవహరిస్తున్నారని తెలిపారు. అసెంబ్లీ సజావుగా కొనసాగితే గత బీఆర్ఎస్ ప్రభుత్వం చేసిన అప్పులు బయట పడతాయాని ఉద్దేశంతో అసెంబ్లీలో గంధరగోళం సృష్టించి అసెంబ్లీ కొనసాగకుండా చేస్తున్నారన్నారు. అత్యుత్తమ పదవిలో ఉన్న దళిత స్పీకర్స్ పై అనుచిత వాక్యాలు చేసిన జగదీశ్వర్ రెడ్డి సభ్యత్వాన్ని రద్దు చేయాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. గత ప్రభుత్వం దళితుని ముఖ్యమంత్రి చేస్తానని వారు మాట తప్పారని, కాంగ్రెస్ ప్రభుత్వం స్పీకర్ చేస్తే బీఆర్ఎస్ ఎమ్మెల్యేలు ఓర్చుకో లేకపోతున్నారు. ఈ సందర్భంగా బస్టాండ్ వరకు ర్యాలీగా తరలివెళ్లి బోధన్ –హైదరాబాద్ ప్రధాన రహదారి పై కేటీఆర్, జగదీశ్ రెడ్డిల దిష్టిబొమ్మ దగ్ధం చేశారు.ఈ కార్యక్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ శ్రీనివాస్ రెడ్డి,క్రమశిక్షణ కమిటీ సభ్యులు రామచంద్రా రెడ్డి,తాండూర్ సొసైటీ చైర్మన్ గంగారెడ్డి, కోఆర్డినేటర్ సభ్యులు నరసింహారెడ్డి, మండల ఉపాధ్యక్షులు లక్ష్మణ్ ఠాగూర్,మండల మైనారిటీ అధ్యక్షుడు ఇమామ్, నియోజక వర్గ యువజన కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి సురేందర్ గౌడ్,నియోజకవర్గ యువజన కాంగ్రెస్ ఉపాధ్యక్షులు గులాం హుస్సేన్, మండల యూత్ అధ్యక్షుడు శ్రీరామ్ గౌడ్, మండల కాంగ్రెస్ నాయకులు ఫారోఫ్, పర్వత రావు ,వెంకయ్య, ఆరిఫ్, తదితరులు పాల్గొన్నారు.





### కేటీఆర్,జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మ దగ్ధం చేసిన కాంగ్రెస్ పార్టీ నాయకులు

**సూర్య,లింగంపేట్**

శాసనసభ స్పీకర్ గడ్డం ప్రసాద్ పై అనుచిత వ్యాఖ్యలు చేసిన బిఆర్ఏస్ నాయకులు కేటీఆర్, జగదీశ్వర్ రెడ్డిల దిష్టిబొమ్మలను లింగంపేట్ కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం దహనం చేశారు.మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌరస్తా ప్రాంతంలో మండల పార్టీ అధ్యక్షుడు బుర్ర నారా గౌడ్ ఆధ్వర్యంలో బిఆర్ఎస్ నాయకులు తీరుపై కాంగ్రెస్ నాయకులు మండిపడ్డారు.మొన్న అసెంబ్లీలో స్పీకర్ శ్రీ ప్రసాద్ కుమార్ పట్ల ఎమ్మెల్యే జగదీశ్వర్ రెడ్డి ఏకవచనంతో మాట్లాడీ సభ మర్యాదను మంటగలిపారని అన్నారు.ఈ కార్యక్రమంలో ఎల్లారెడ్డి మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ జొన్నల రాజు,టీపిసిసి మైనార్టీ సెల్ ప్రధాన కార్యదర్శి రఫీయోద్దిన్, లింగంపేట్ టౌన్ అధ్యక్షుడు ప్రసాద్ గౌడ్,మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దశరత్ నాయక్,మండల యూత్ అధ్యక్షుడు సుప్పాల రాజు,సోషల్ మీడియా కోఆర్డినేటర్ నగేష్,కాంగ్రెస్ నాయకులు వంజారి ఎల్లమ్మ,దూరిశెట్టి అశోక్,ఏదుల్,కాశీం,పిల్లి శ్రీనివాస్,గోపిగౌడ్,జక్షాని రవి,సాయిలు,గంగారెడ్డి, కార్యకర్తలు పాల్గొన్నారు.

### హిందువులు ఐకంగా ఉండాలి - విడగొట్టాలని కుట్ర జరుగుతుంది.

**సూర్య - మోపాల్**

దేశంలో హిందువులను విడగొట్టే కుట్ర జరుగుతుందని, అందుకే ఇందువులందరు ఐక్యంగా ఉండాలని, రాష్ట్రీయ స్వయం సేవకు సంఘ్ దక్షణ మధ్య క్షేత్ర ధర్మ జాగరణ ప్రముఖ్ అమర లింగన్న అన్నారు. ఆర్ ఎస్ ఎస, శత వసంత ఉత్సావల్లో భాగంగా ఆదివారం గిరిరాజ్ ప్రభుత్వడిగ్రీ కళాశాల మైదానములో ఇందూర్ నగర శాఖల సంగమం నిర్వహించారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ ప్రతి హిందువు సంఘాటితంగాఉండాలని సూసించారు. ఇప్పటికి దేశంలోని కొన్ని ప్రాంతాల్లో హిందువులు బలవంతంగా మైనార్టీ లోకి వెళ్లిపోతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు. తల్లి దండ్రులు హిందూ సంప్రదాయం పై అవహగాహనా కల్పించాలని అన్నారు. ఆర్ ఎస్ ఎస్, అంటే సమయ పాలన, క్రమశిక్షణ అన్నారు. సంఘముని అర్ధము చేసుకోవాలంటే ప్రత్యేక్షంగా అనుభవించాలన్నారు. కొందరు ఇందువులే ఆర్ ఎస్ ఎస్,పై విమర్శలు చేయడం బాధాకర విషయం అన్నారు. హిందువులు బలహీన పడితే దేశం బలహీన అవకాశం ఉందని అభిప్రాయం వ్యక్తం చేశారు. అంతకు ముందు 56.శాఖల కార్యకర్తలు పాల్గొని శరీరక్ నిర్వహించారు. ఈ కార్యక్రమములో విభాక్ కార్య వహ అరుగుల సత్యం, ఎమ్మెల్యే దానన్ పాల్ సూర్య నారాయణ గుప్తా,దినేష్ కులకర్ణి తదితరులు పాల్గొన్నారు.



### అంబేద్కర్ మినీ కళ్యాణ మండప నిర్మాణ పనులు ప్రారంభం

**సూర్య- బిక్కనూర్**

మండలంలోని జంగంపల్లి గ్రామంలో ఆదివారం ఎమ్మెల్యే కాటిపల్లి వెంకటరమణారెడ్డి సొంత నిధులతో నూతనంగా నిర్మిస్తున్న అంబేద్కర్ సంఘ మినీ కళ్యాణ మండప భవన నిర్మాణానికి మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు ఉప్పరి రమేష్ భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఎన్నికలకు ముందు గ్రామ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులకు ఇచ్చిన హామీ మేరకు నిర్మాణ పనులను ప్రారంభించినట్లు, ఈ సందర్భంగా అంబేద్కర్ సంఘం తరఫున ఎమ్మెల్యే కు కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు శ్రీధర్ రెడ్డి, జనరల్ సెక్రెటరీ తిరుమలేష్, మహిళా మోర్చ జిల్లా నాయకురాలు పావని మోహన్ రెడ్డి,పోతరాజు, వెంకటేశ్, పెరిక గ్రామ అధ్యక్షులు కుమ్మరి నరేందర్ గ్రామ అంబేద్కర్ యువజన సంఘ సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

### ఎల్ఆర్ఎస్ సబ్సిడిని సద్వినియోగం చేసుకోవాలి

**- లింగంపేట్ ఎంపీడీవో నరేష్**

**సూర్య,లింగంపేట్**



మండల కేంద్రంలో ప్లాట్లు ఉన్న వ్యక్తులు ఎల్ఆర్ఎస్ కట్టుకోవాలని లింగంపేట్ ఎంపీడీవో నరేష్ పేర్కొన్నారు.ఆయన ఆదివారం లింగంపేట్ విలేకరులకు ఒక ప్రకటనలో తెలిపారు.అక్రమ లేఔట్లలో ప్లాట్లు కొనుగోలు చేసిన వారికి తెలంగాణ ప్రభుత్వం ఊరటరించే వార్త చెప్పిందని అన్నారు.ఎల్ఆర్ఎస్ పెండింగ్ ఉన్న వాళ్లు ఈనెల 31 తారీకు వరకు 25 శాతం సబ్సిడీ ప్రభుత్వం నుండి ఇవ్వడం జరుగుతుందని తెలిపారు. పెండింగ్ ఎల్ఆర్ఎస్ ఉన్న వ్యక్తులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఎంపీడీవో సూచించారు.